శ్రీ పార్థసారథి జర్నలిస్టుల కాలనీని సందర్శించారు. ముప్పిన, బైండింగ్, జర్నలిజంలో యువకులకు శిక్షణ నిచ్చే నిమిత్తం ఒక పథకం నిర్వహించాలని ఆయన సూచన చేశారు.

శ్రీ పార్థసారథి నివాస్ శ్రీ కె. విజయ రత్నం నడుపుతున్న ఆనాథ శరణాలయాన్ని చూసి అక్కడి స్కూల్‌లో క్రాఫ్ట్ కేంద్రం వెలకొల్పడానికి అయిదు వందల రూపాయలు ఇవ్వనున్నట్టు ప్రకటించారు.

యువజన సమితి

రాజమండ్రి, జూలై 20— మొన్న స్థానిక 'ఆంధ్ర కేసరి' యువజన సమితిలో ఆంధ్రప్రదేశ్ యువజన సంక్షేమ శాఖ డైరెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి ప్రసంగించారు వారికు సమితి ప్రెసిడెంటు శ్రీ దాసరి సుబ్బారావు అధ్యక్షత వహించారు.

శ్రీ ఫామ్రిదికం రామారావు స్వాగతం పలికారు. శ్రీయుతులు వాక అప్పలస్వామి, వరదా బ్రహ్మేశ్వరం, జి. ఎస్. ఆర్. ఆంజనేయులు, ఏలూరు సూర్యారావు, కె. ప్రభాంతకుమార్, ఎం. చిరంజీవి, పి. వి. కృష్ణమూర్తి కూడా సభలో ప్రసంగించారు. శ్రీ డి. వి. రమణ వందన సమర్పణం చేశారు.

బళ్ళారి రాఘవ జయంతి

రాజమండ్రి, జూలై 21— స్థానిక పిల్స్ కల్చరల్ సెంటర్ సమావేశం మొన్న శ్రీ పొట్టి శ్రీరాములు గ్రంథాలయం హాలులో శ్రీ బొడ్డు బుల్లెయ్యి అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి శ్రీ కోట్లపు లక్ష్మణ స్వామి సెంటర్ కార్యక్రమాన్ని వివరించారు.

ఆంధ్ర నాటకరంగంలో నిరూపమైన మార్పులు తీసుకువచ్చిన బళ్ళారి రాఘవ 33వ జయంత్యుత్సవాలను ఫిల్స్ కల్చరల్ సెంటర్ ఆధ్వర్యాన వచ్చే నెలలో నిర్వహించడానికి, ఆ సందర్భంగా నాటకోత్సవ తేదీలను ఏర్పాటు చేయడానికి సమావేశంలో తీర్మానించారు.

"ప్రస్తుత పరిస్థితికి ప్రణాళికలే కారణం"

కాకినాడ సభలో ఎం.పి. శ్రీ సంజీవరావు విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ జూలై 20 — దూర దృష్టి కొరవడి ప్రణాళికలను రూపొందించిన పరిణామంగానే ఆహార సంక్షోభం, విద్యావంతులలో నిరుద్యోగం ఇక్కడ కొరత ఏర్పడిన పని పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఎం.ఎస్. సంజీవరావు విమర్శించారు.

కాకినాడ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ సభలో ప్రసంగిస్తూ నగర ఉత్తర భాగానికి గోదావరి జలాల అవసరతను గురించి వివరించారు.

పొలాలు పాగుకు నీరు ఎంత అవసరమో పరిశ్రమలకు కూడా నీరు అంత అవసరమని శ్రీ సంజీవరావు అన్నారు.

కాకినాడలాంటి పట్టణాలలో ఎక్కువ పరిశ్రమలను నెలకొల్పడం ద్వారా ఉత్పత్తిని పెంచాలని ఆయన సూచించారు. దీని వల్ల నిరుద్యోగులైన విద్యావంతులకు ఉద్యోగాలు లభించగలవని శ్రీ సంజీవరావు చెప్పారు.

డిప్యూటీ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా ఎన్నికైన శ్రీ జె. వి. ఆర్. ఆర్. భాను కాకినాడ లయన్స్ క్లబ్ కొత్త ప్రెసిడెంట్ శ్రీ కె. సుబ్రహ్మణ్యరావు, ఇతర పదవులలో ప్రమాణ స్వీకారం చేయించారు.

శ్రీ కె. సుబ్రహ్మణ్యరావు ప్రసంగిస్తూ నాణ్యత ప్రణాళికల అమలు తర్వాతకూడా ప్రజలు సుఖంగా లేరని ప్రణాళికలేవన్నదే వారు వంటకంగా వున్నారని చెప్పారు.

కార్యదర్శి శ్రీ ఎం. వీరభద్రరావు వందన సమర్పణ చేశారు.

రాళ్ళపాడులో యువజన శిబిరం

(ఆంధ్రజ్యోతి విలేకరి)

ఒంగోలు, జూలై 20— ప్రకాశంజిల్లా ఉలవపాడు మండలానికి చెందిన రాళ్ళపాడులో యువజన శిబిరాన్ని మొన్నప్రారంభించారు. ప్రిన్సిపాల్ శ్రీ బి. సుబ్రహ్మణ్యం స్వాగతం పలికారు.

కందుకూరు డిప్యూటీ కలెక్టరు శ్రీ కె. వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. జిల్లా మెడికల్ ఆఫీసరు డాక్టరు జె. వీరాస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

శ్రీ పవని శ్రీధరరావు ప్రసంగించారు. శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం అతిథులను పరిచయం చేశారు.

కనిగిరి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, తహశీల్దారు, కందుకూరు, చీరాల కాలేజీల నుంచి 50 మంది విద్యార్థులు 25 మంది యువజనులు వచ్చారు.

సహకార సంఘం

రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె. వెంకటేశ్వర్లు 49 మంది సభ్యులతో ఎన్నికైన రాచెర్లపాలెం పనిషి సహకార వ్యవసాయ పరపతి సంఘానికి 'ప్రారంభోత్సవం' చేశారు. కలెక్టరు పి. ఎ. శ్రీ ఎ. మాలకొండయ్య సభకు అధ్యక్షత వహించారు. క్యాంపు ఆఫీసు శ్రీ ఎ. పి. శ్రీనివాసరావు అతిథులు వందన సమర్పణం చేశారు.

"కరువుకు వ్యతిరేకంగా యువతరం" కరీంనగర్ జిల్లా బేగంపేట గ్రామంలో చెరువునుంచి పొలాలకు పంట కాలువను త్రవ్వుతున్న దృశ్యం

విద్యుచ్ఛక్తి రేట్లు హెచ్చింపు

శ్రీ వై. వి. కృష్ణారావు విమర్శ

హైదరాబాద్, జూలై 20— వచ్చే ఆగస్టు ఒకటవ తేదీనుంచి వ్యవసాయానికి విధించాలంటే విద్యుత్ రేట్లలో 12 పైసలనుంచి 16 పైసలకు. వంటవార్ల కనీస వార్షికం 50 నుంచి 60 రూపాయలకు పెంచడానికు విద్యుత్ మండలి తీసుకొన్న నిర్ణయాన్ని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావు నిన్న ఒక ప్రకటన చేశారు.

ఈ నిర్ణయంవల్ల రాష్ట్రంలోని రైతులపై రెండువేల కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని అన్నారు.

మెట్ట ప్రాంతాలలో గత మూడు సంవత్సరాలనుంచి కరవు పరిస్థితి నెలకొనడం వల్ల రైతులు ఆర్థికంగా కృంగిపోయారని ఆయన తెలిపారు.

"ఆంధ్ర విద్యార్థులకు అదనపు సీట్లు అనుమతించవద్దు"

ఉస్మానియా వైస్ ఛాన్సలర్‌కు తెలంగాణా విద్యార్థుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జూలై 20— ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల ప్రతినిధివర్గం మొన్న వైస్ ఛాన్సలర్ శ్రీ ఎన్. వరాహ రెడ్డిని కలుసుకొని యూనివర్శిటీ అధీనంలోగల కాలేజీలలో వృత్తివిద్యా తరగతులలో కాని, ఇతర తరగతులలోకాని ఆంధ్ర విద్యార్థులకు ఇప్పటికంటె ఎక్కువ సీట్లు అమలు చేయవద్దని కోరుతూ మెమొరాండం సమర్పించారు.

ఇటీవల మెడికల్ ఇంజనీరింగ్ కాలేజీలలో చేసిన సీట్లకోసం జరిగే ప్రవేశ పరీక్షలలో ఆంధ్ర విద్యార్థులతోపాటు, తెలంగాణా విద్యార్థులకు కూడా అవకాశమివ్వాలని వారు కోరారు.

వారి ఇబ్బందులను పరిశీలిస్తానని వి. వైస్‌ఛాన్సలర్ స్థానాలకు అన్ని ప్రాంతాల వారికి అవకాశం కల్పిస్తానని వైస్‌ఛాన్సలర్ హామీనిచ్చినట్టు తెలుస్తున్నది.

రెండు గృహ అవసర వస్తువుల డిపోలు

భద్రాచలం డివిజన్‌లోని గిరిజనగ్రామాలలో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, జూలై 20— కొత్తగూడెంలోని గిరిజన క్రెడిట్ కార్పొరేషన్ డిజనల్ మేనేజరు శ్రీ వి. సూర్యనారాయణమూర్తి, తెలిపినట్టు గ్రామాలలో ఏర్పాటైన గృహ అవసరాలకు కావలసిన వస్తువులకు సంబంధించిన రెండు డిపోలకు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు స్థానిక జి. పి. సి. లిమిటెడ్ సంస్థ మేనేజరు శ్రీ కృష్ణారావు ఈ డిపోలవల్ల గిరిజనులకు కలిగే ప్రయోజనాలను వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవలసిందవారిని కోరారు.

ఈ రెండు డిపోలు ఏర్పాటుతో భద్రాచలం డివిజన్‌లో నడుపబడుతున్న ఈనాటి డిపోల సంఖ్య 24 కు పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

ధరల పెరుగుదల

హైదరాబాద్ సోషలిస్టు సదస్సు ఆందోళన

హైదరాబాద్, జూలై 20— రాష్ట్రంలో తక్షణం ప్రకాశ్యాన్ని పాలనను పునరుద్ధరించకపోతే, లేదా శాసనసభను కూడా రద్దు చేసి, స్థానిక సంస్థలకు, పురపాలక సంఘాలకు, శాసనసభకు తిరిగి ఎన్నికలు జరిపించాలని నగర సోషలిస్టుల సదస్సు ఒక తీర్మానం ఆమోదించింది.

సోషలిస్టు పార్టీ కార్యకర్తల సదస్సు మొన్న ఇక్కడ తెలంగాణా సోషలిస్టుపార్టీ కన్వీనర్ శ్రీ పిరతీ సింగ్‌లస్కారి అధ్యక్షత జరిగింది.

ధరలు విపరీతంగా పెరిగిపోతున్న విషయం ఈ సదస్సులో వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు.

సిండికేట్ బ్యాంకిచే ఉపాధ్యాయులకు బుణాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, జూలై 20— బ్యాంకులో ఖాతా తెరచిన ఉపాధ్యాయులకు టీచర్స్ ఫైనాన్స్ వారంలో జూలై 23, 28 తేదీలలో బుణ సౌకర్యం కల్పిస్తారు.

ఈ వారం రోజులలో ఖాతా తెరచిన ఉపాధ్యాయులకు మాత్రమే ఈ సౌకర్యం లభిస్తుందని స్థానిక సిండికేట్ బ్యాంకు ఏజంటు తెలియజేశారు.

రాజకీయ శిక్షణ శిబిరం

జనగాన వల్లిలో విద్యావంతులైన ఉద్యోగులకు ప్రజాస్వామ్యానికు సంబంధించిన శిక్షణ ఇచ్చే నిమిత్తం ఒక రాజకీయ శిక్షణ శిబిరాన్ని నెలకొల్పనున్నట్టు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎం. పి. సుబ్బారెడ్డి చెప్పారు.

జూలై 29 నుంచి ఈ శిబిరం 12 రోజులు నడిచేస్తుంది.

జమ్మలమడక పంపింగ్ పథకం

పరిశీలనకు ప్రకాశం జిల్లా కలెక్టర్ హామీ

దర్శి, జూలై 20— పుట్టెనవారిపాలెం, జమ్మలమడక గ్రామాల పంపింగ్ స్కీములను పరిశీలించగలనని ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీ టి. ఆర్. ప్రసాద్ హామీ ఇచ్చినట్లు, తదనుగుణంగా ఎలక్ట్రిసిటీ డివిజనల్ ఇంజనీర్‌ను ఆదేశించినట్లు శాసనసభ్యుడు శ్రీ డి. రాజగోపాలరెడ్డి తెలియజేశారు.

ఆ రెండు గ్రామాల ప్రజలు కాలవ త్రవ్వకానికి ఇచ్చిన రోజు 30 వేలరూపాయల విరాళం ఇచ్చారు.

ఈ పథకాలను అమలుజరిపితే ఎనిమిది వందల ఎకరాలు సాగులోకి వస్తాయి. రెండు గ్రామాలకు దుర్భిక్ష ప్రమాదం కొంతవరకు తగ్గుతుంది.

కోర్కెల సాధనకు ఆందోళన

రాష్ట్ర ఉపాధ్యాయ ప్రతినిధుల నిర్ణయం

హైదరాబాద్, జూలై 20— ఆంధ్రప్రదేశ్ టీచర్స్ సమాఖ్య, తెలంగాణా ఉపాధ్యాయుల సంఘం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్, సంయుక్త రాష్ట్ర టీచర్స్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయుల సమాఖ్య, ప్రైమరీ టీచర్స్ గిల్డ్ ప్రతినిధులు ఇటీవల ఇక్కడ సమావేశమై తమ కోర్కెలసాధన కోసం ఆందోళన కార్యక్రమాన్ని రూపొందించారు.

1970 మార్చి 30 వ తేదీన కుదిరిన ఒప్పందంలోని పెక్కు అంశాలు అమలు కానందుకు వీరు విచారం వెలిబుచ్చారు.

జూలై 25 నుంచి ఆగస్టు మూడువరకు "పాదయాత్ర వారం" (కార్ ఎక్స్‌పెడిషన్) జరపాలని, ఆగస్టు నాలుగు కాని ఆరు కాని కరవు దినం పాటించాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రభుత్వ ప్రభుత్వేతరులకు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టెలిగ్రామ్‌లు పంపుతారు.

కర్నూలులో యూనియన్ బ్యాంకి శాఖకు ప్రారంభోత్సవం

కర్నూలు, జూలై 20— యూనియన్ బ్యాంకి జాతీయం అయిన తర్వాత నాల్గవ వార్షికోత్సవ సందర్భంగా ఇక్కడ నూతన బ్రాంచికి పాతేరు కన్వీనర్ శ్రీ సి. వి. కొండారెడ్డి నిన్న ప్రారంభోత్సవంచేశారు.

ఈ సందర్భంగా బ్యాంకి రీజినల్ మేనేజరు శ్రీ బార్లా ప్రసంగిస్తూ, రాయలసీమలో తమ బ్యాంకికి ఇది మొదటి శాఖ అని తెలిపారు. మొత్తం 16 జిల్లాల ప్రధాన తంత్రాలలో తమ శాఖలున్నట్లు ఆయన చెప్పారు.

ఈ సంవత్సరాంతానికి చిత్తూరులో శాఖను ప్రారంభించనున్నట్టు ఆయన తెలిపారు.

ఆర్. టి. పి. అధికారుల రాక

ఇటీవల సంధ్యాల వద్ద పైలు, ఆర్. టి. పి. పట్టు కొన్న సందర్భంగా గాయాలు తగిలి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నవారిని పరామర్శించేందుకు ఆర్. టి. పి. ఆపరేషన్స్ డైరెక్టరు శ్రీ ఎం. అనంత, ఒంగోలు డిప్యూటీ కంట్రోలర్ శ్రీ మల్లప్ప నిన్న ఇక్కడికి వచ్చారు.

జిల్లా కలెక్టరు శ్రీ టి. ఎస్. రాఘవేంద్ర ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందుతున్న వారికి ఎక్స్‌గ్రేషియా గ్రాంటుగా రు 200లు పంపిణీ చేశారు

కేసు దర్యాప్తు జరుగుతున్నది.

సంధ్యాలవద్ద పంచదార ఫ్యాక్టరీ

గవర్నర్‌కు విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 20— సంధ్యాల పట్టణంలో సహకార రంగంలో చక్కెర కర్మాగారాన్ని నెలకొల్పవలసిన అవసరం వున్నదని ప్రభుత్వాన్ని కోరుతూ శాసన సభ్యులు శ్రీ దొడ్డా వెంకటరెడ్డి, నిన్న రాష్ట్ర గవర్నరుకు జ్ఞాపకపత్రం సమర్పించారు.

కె. సి. కెనాల్ నిర్మీకరణ కింద 14 వేల ఎకరాలలో చెరకు పండిస్తున్నట్టు ఆయన తెలిపారు.

సంధ్యాల చుట్టుపక్కల గ్రామాలలో మంచి నీటి ఎండ పున్నందువల్ల సంధ్యాలలో పాల శీతలీకరణ కేంద్రాన్ని నెలకొల్పాలని కూడా ఆయన కోరారు.

పేదలకు ఆహారధాన్యాల సరఫరాకు చౌక దుకాణాలను కూడా తెరవాలని ఆయన కోరారు.

న్యూయార్క్‌లో హిందూ దేవాలయాల నిర్మాణం

ఆంధ్రప్రదేశ్‌నుంచి 10 లక్షలు విరాళం పంపనున్నట్టు దేవాదాయ కమిషనర్ వెల్లడి

(ఆంధ్రజ్యోతి విలేకరి)

కాకినాడ, జూలై 21— న్యూయార్క్‌లో నిర్మించనున్న హిందూ దేవాలయాలకు ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయాలు ఎనిమిది లక్షల రూపాయలు విరాళం ఇస్తాయని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ కమిషనరు శ్రీ కె. రామదేవరావు ఇటీవల ఇక్కడ అన్నారు.

ఆయన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ఈ సంవత్సరాంతానికి రాష్ట్రం మొత్తం మీద కనీసం 950 విగ్రహాలను చక్కించి న్యూయార్క్ పంపనున్నట్టు చెప్పారు.

పిట్స్‌బర్గ్‌లో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని కూడా ఆయన తెలియజేశారు.

స్థానిక ఇంగ్లీషు పత్రిక ఎడిటర్ శ్రీ కృష్ణజీ, తూర్పుగోదావరి జిల్లాలో విస్తృత పరంగల శ్రీ లక్ష్మీనారాయణ ఆలయం, చొల్లంగిలోని ఆలయాలు విధులు కొరత మూలంగా రోజువారి కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు.

సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో గోష్ఠి

స్థానిక సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఇటీవల గోష్ఠి జరిగింది

వక్తలు ప్రణాళికలను జాగ్రత్తగా రూపొందించి అచ్చరంగా అమలు జరపవలసిన అవసరాన్ని గురించి ప్రసంగించారు.

శ్రీయుతులు ఎం. కె. జమాన్, అల్లం రాజు, ఎస్. రావు, సూర్యనారాయణశర్మ, పద్మనాభశాస్త్రి, ఎం. శ్రీరామమూర్తి, గన్నకల, పి. అశోకరావు గోష్ఠిలో పాల్గొన్నారు.

తెలంగాణా కాంగ్రెస్ ఫోరం మహబూబ్‌నగర్ బాట విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, జూలై 20— రాష్ట్రంలో రాజకీయ సంక్షోభాన్ని వివరించేందుకు ఆంధ్రప్రదేశ్‌ను తక్షణం విభజించాలని మహబూబ్‌నగర్ ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరం ప్రధానికి, కేంద్ర నాయకులకు విజ్ఞప్తి చేసింది.

తెలంగాణా ప్రజలు తమ ప్రయోజనాల కోసం ఎటువంటి ఆందోళన అయినా ప్రారంభించగలరని ఫోరం హెచ్చరించింది.

ఆకాశవాణి

ఆదివారం జులై 22

విజయవాడ

ఉ॥ 8.20 మద్దుల గురుం: పిరియర్ నాటిక 2 వ భాగం. రాత్రి నడిదూరి మద్దారావు మా॥ 11.45 కల్పలత. 2.10 ఎన్ సుందరాదేవి వి. వి. కవితధార: వయొలిన్. విడుమోలు సుమతి: మృదంగం 3.05 శ్రీధరణాలు: సంగీత నాటిక రచన. సమర్పణ: శ్రీ గోపాలి. సా॥ 7 15 మన గ్రామాభివృద్ధి: రూపకం. రచన. ఎం నాగరాజు. 7.45 ఊహాజీవులు నాటిక: సమర్పణ: నవీన నాటకమండలి 8.30 సమస్యాపూరణం. 9.15 ప్లాట్ ఫాట్ 9.30 జానపదగేయాలు 9.45 రాగం. జానం. పల్లవి. డి. పాండురంగారావు: వయొలిన్. కె. సీతారాం మృదంగం.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 7.15 ప్రాశస్త్య కావ్యములు: పాంథిక జీవనం. ప్రసంగం: కె తమల. 7 45 చిత్రసీమ. 8.30 బి ఆర్ సి. అయ్యంగార్. 9.50 లలితసంగీతం. కె. శేషాబాయి మా॥ 1 30 జంటస్వరాలు. సీరియర్ నాటిక 3 వ భాగం రచన. వాసిరెడ్డి సీతాదేవి. పి. ఆనందారావు. 2 10 ఎటికి ప్రతి: రూపకం. మనము మన రాష్ట్రము: స్కెచ్ సా॥ 7.15 పన్నుకాదు ప్రజల అభివృద్ధి పథం. కథన. 7.45 చిత్రసీమ. 8.00 మాటకుమాట—వేదాంత పీఠంలో: ప్రసంగం 8.10 ఈమాసపు పాట. 8 30 సమస్యాపూరణం. 8.45 లలిత సంగీతం: ఎం. వెంకటగోపాలం. 9.15 సంగీత చర్చ: అన్నవరపు బుర్రి వెంకటరత్నంతో పరిచయం.

హైదరాబాద్—బి

ఉ॥ 7.20 జి రమణాం. ఆంగ్లంలో కథానిక. 7.30 చిత్రసీమ. 10.02 గోవిందరావ్ దంతాలే. మా॥ 1.45 వహీద్ ఖాన్ 2.00 పిల్కగానే. సా॥ 9.30 లక్ష్మీకంఠరీ. నిర్మలాదేవి.

మద్రాసు — ఎ

ఉ॥ 6.35 డి. కె. పట్టమ్మాళ్. 7.45 పైరసంగళం ఎస్. లక్ష్మీనారాయణన్. గాత్రం. 9.30 జానకి శ్రీనివాసన్: వీణ. 10.04 సుందరీ తంబి. మా॥ 12.50 రేవతి రత్నస్వామి ఇందిరా మణ్యాగానన్. మల్లిక్. సా॥ 5.04 కారదా రామతంద్రన్ 8.04 మనిరి మృదుహ్మణ్యాయ్యర్. 9.15 సిక్కిలి బి. కుంజుమణి ఎన్.పిలి: వేణువు కోయంబత్తూరు బి దక్షిణామూర్తి: మృదంగం. 10.30 ఆలీ అక్బర్ ఖాన్. సరోద్

మద్రాస్ — బి

ఉ॥ 7.15 పాశ్చాత్య సంగీతం. 7.30 సంగీత మంజరి: ఎం. ఎం. దండపాణి దేశికర్. 8.20 వివిధతారలతో పిల్లల పరిచయం. మా॥ 1.30 యువస్వాన్—నాటిక రచన: అవిసెటి మన్మథరావు సమర్పణ: కళాప్రపూర్ణ కాపు కళాసమితి.

రాజమండ్రిలో నిరసన దినం

నల్ల జెండాలతో ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి జూలై 20— ఆంధ్ర పదవ్యవస్థ కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా నై ఆంధ్ర ప్రదేశ్ నిత్య పరిష్కరించుకొని నిన్న ఇక్కడ "డాక్ దే" పాటించారు పట్టణంలో పెక్కు చోట్ల నల్లజెండాలను ఆవిష్కరించారు.

శ్రీ కొమ్మిడి లింగరాజు డాక్టర్ వి. వి. నాగేశ్వరరావు, శ్రీ కుటిపూడి రామారావు, శ్రీమతి అడ్డేపల్లి వివేకానందదేవి గారు కాకినాడ పట్టణంలో ఊరేగింపు జరిగింది ఊరేగింపులో పాల్గొన్నవారు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్రత్యేక ఆంధ్ర కావాలని నినాదాలు చేశారు ఊరేగింపులో మహిళలు కూడా పాల్గొన్నారు

అంతకుముందు శ్రీ కొమ్మిడి లింగరాజు అధ్యక్షతన సభ జరిగింది ప్రత్యేక ఆంధ్రమే మెలనే ప్రకటించాలని కోరుతూ ఈ సభలో ఒక తీర్మానం ఆమోదించారు.

దాదాపు ఎ. వి. నాగేశ్వరరావు స్వాగతం చెప్పగా. శ్రీయుతులు వెంకట్నదార్, జి రామలింగేశ్వరరావు. ఎం. సాంబశివరావు, పోతుకూచి మూర్తి నారాయణ, ఏ. త్యాగానందం. శ్రీమతి వివేకానందదేవి ప్రభృతులు ప్రసంగించారు.

హైదరాబాద్ జిల్లాలో బావుల త్రవ్వకం

పరిషత్ ఛైర్మన్ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జూలై 20— పంచాయితీరాజ్ వ్యవస్థకింద మిగిలిపోయిన పనులను గురించి సమీక్షించేందుకు మొన్న హైదరాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ ఎం. లోడ్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి అన్ని పంచాయితీ సమితుల అధ్యక్షులు, వి డి ఓలు తదితర జిల్లా పరిషత్ అధికారులు హాజరైనారు

గిరిజన గ్రామాలలో బావుల త్రవ్వకాన్ని పూర్తి చేయాలని శ్రీ లోడ్ రెడ్డి కోరారు

చేనేత పనివారికి ఉపాధి కల్పన

కేంద్రం నిర్ణయంపట శ్రీ కొండా లక్ష్మణ్ హర్షం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జూలై 20— చేనేత రంగాన్ని దృష్టిలో పెట్టుకొని, వారికి ఉపాధి కల్పన చేసేవిధంగా కేంద్ర ప్రభుత్వం పథకాన్ని రూపొందించడాన్ని హర్షిస్తూ ప్రకటిస్తూ మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నిన్న కేంద్ర మంత్రి ప్రొఫెసర్ భట్టాచార్యకు టెలిగ్రాం పంపారు.

ప్రధాని ఇందిరా గాంధీకి కూడా ఆ టెలిగ్రాం కాపీ పంపారు.

వాణిజ్య రాజకీయం కేంద్ర మంత్రి ఇక్కడివున్నప్పుడు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకొన్నందుకు కోట్లాది చేనేతకారులకు తరతరాలుగా కొత్త ఉత్సాహం వచ్చిందని శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ పేర్కొన్నారు.

సంధ్యాల చుట్టుపక్కల గ్రామాలలో నీటి సమస్య

గవర్నర్‌కు విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 20— సంధ్యాల పట్టణంలో సహకార రంగంలో చక్కెర కర్మాగారాన్ని నెలకొల్పవలసిన అవసరం వున్నదని ప్రభుత్వాన్ని కోరుతూ శాసన సభ్యులు శ్రీ దొడ్డా వెంకటరెడ్డి, నిన్న రాష్ట్ర గవర్నరుకు జ్ఞాపకపత్రం సమర్పించారు.

కె. సి. కెనాల్ నిర్మీకరణ కింద 14 వేల ఎకరాలలో చెరకు పండిస్తున్నట్టు ఆయన తెలిపారు.

సంధ్యాల చుట్టుపక్కల గ్రామాలలో మంచి నీటి ఎండ పున్నందువల్ల సంధ్యాలలో పాల శీతలీకరణ కేంద్రాన్ని నెలకొల్పాలని కూడా ఆయన కోరారు.

పేదలకు ఆహారధాన్యాల సరఫరాకు చౌక దుకాణాలను కూడా తెరవాలని ఆయన కోరారు.

యజమానులారా !

మీ ఉద్యోగులకు ప్రతి నెలా వేతనాలు చెల్లించేటప్పుడు దయచేసి ఈ క్రింది విషయాలు గుర్తుంచుకోండి :

i) వేతనము (అలవెన్సులు కలుపుకొని) సంవత్సరానికి రు. 5,000 కు మించి వక్షంలో హెచ్చు తగ్గులు లేకుండా సరయిన పన్ను మొత్తాన్ని మూలంలో మినహాయించుకోవాలి.

ii) అలా మినహాయించిన పన్ను మొత్తాన్ని ఒక వారం రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి జమకట్టాలి.

చట్టాన్ని గౌరవించి, దండనగా పడ్డి, శిక్ష, వ్యాజ్యానికి మీరు గురి కాకుండా చూడండి.

ఇంకా వివరాలకు మీ ఆదాయం పన్ను అధికారిని / ఆదాయం పన్ను శాఖలో ప్రజా సంబంధాల అధికారిని సంప్రదించండి.

జారీ చేసినవారు :

ది డైరక్టరేట్ ఆఫ్ ఇన్స్‌పెక్షన్,

(రిసర్చ్ స్టాటిస్టిక్స్ అండ్ పబ్లికేషన్)

మయూర్‌భవన్, కనాట్ ప్లేస్,

న్యూఢిల్లీ.

davp 73/168

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

విద్యాశాఖ

(నాన్ ముల్కీ విద్యార్థులకు విద్యాసౌకర్యాలు)

గవర్నమెంటు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ హైద్రాబాద్

(బి ఎ బి కాం బి ఎస్ సి., మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులు మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కోర్సు 1973-74 లో ప్రవేశము కొరకు నోటిఫికేషన్)

నాన్ ముల్కీ విద్యార్థులకు విద్యా సౌకర్యముల కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే జారీచేయబడిన నిబంధనల మేరకు. ఒక డిగ్రీ కళాశాల మరియు మూడు జూనియర్ కళాశాలలు హైదరాబాద్‌లో నెలకొల్ప బడినవి డిగ్రీ కళాశాలలో 480 సీట్లు మరియు జూనియర్ కాలేజీలో ప్రతి ఒక్క దానిలో 320 సీట్ల చొప్పున ఎర్పాటు చేయబడినవి. ఆంధ్రప్రదేశ్‌లో నివాసితులై అర్హత గల అభ్యర్థులందరూ ప్రవేశము కొరకు దరఖాస్తు చేయుటకు అర్హులు డిగ్రీ కళాశాల మరియు జూనియర్ కళాశాలలో ప్రవేశముకొరకు అట్టి అర్హతలుగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి

దీనికు తెలియపర్చబడిన కాండిషన్స్ కలవు.

డిగ్రీ క్లాసులు :

లాంగ్వేజెస్

పార్టు I
1 ఇంగ్లీషు
2 తెలుగు
3 హిందీ
4 సంస్కృతం
5 ఉర్దు

అప్షనల్

పార్టు II
1. బాటనీ, జూయాలజీ అండ్ కెమిస్ట్రీ
2 లెక్కలు ఫిజిక్స్ అండ్ కెమిస్ట్రీ
3. హిస్టరీ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్సు
4. కామర్స్

ఇంటర్మీడియెట్ క్లాసులు :

పార్టు I ఇంగ్లీషు
పార్టు II 1. తెలుగు. 2 హిందీ. 3 ఉర్దూ 4. కన్నడం

సైన్సు గ్రూపు

పార్టు III
1 జనరల్ బయాలజీతో లెక్కలు. ఫిజికల్ సైన్సు
2 జనరల్ లెక్కలతో ఫిజిక్స్, బయాలాజికల్ సైన్సు

ఆర్టు గ్రూపు

1 లెక్కలు ఎకనామిక్స్ & కామర్స్
2 హిస్టరీ. ఎకనామిక్స్ & సివిక్స్
3 కామర్స్ ఎకనామిక్స్ & సివిక్స్
4 మోడరన్ లాంగ్వేజ్ హిస్టరీ & సివిక్స్

డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల రెండింటికీ మా దాదులకు, మరియు బాలికలకు ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం రెండు టిలోనూ ప్రవేశము జరుగును

దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టసులు దిగువ సంతకముదారుని కార్యాలయము నుండి. కార్యాలయము ఎనిమిదియ రోజులలో పని గంటలలో పొందవచ్చును (అంద

సిండికేట్ బ్యాంక్

దేశంలోగల తన అన్ని బ్రాంచీలలోను
జూలై 23 నుంచి 28, 1973 వరకు

ఉపాధ్యాయ వారోత్సవము

జరుపునని సంతోష పూర్వకంగా తెలియపర్చుచున్నది

అన్ని స్కూళ్ళు, మరియు కాలేజీల యొక్క ఉపాధ్యాయులు తమ సమీపమున గల హ్ బ్రాంచిని వారోత్సవ సందర్భముగా సందర్శించి వారికి మేము కల్పించే ప్రత్యేక సౌకర్యములు అవధానాన చేసి కోవలసిందిగా ఆహ్వానించు చున్నాము.

SB/35 M

50 బహుమతులు గెలుపొందండి

ఈ వారములో ప్రారంభించిన అక్కౌంట్ల మధ్య ఒక లకీడిప్ నిర్వహించ బడును. మీరు మీ ఒకటి లేక అపైన వున్న మా స్కీములలో ఒక అక్కౌంట్ తెరచి బహుమతి పొందేందుకు అదృష్టవంతులు కండి

సిండికేట్ బ్యాంక్
హెడ్ ఆఫీసు మణిపాల్ (మైసూర్ స్టేట్)। బ్రాంచీలు 590 పైగా
కె. కె. పాయ్ మేనేజింగ్ డైరెక్టర్

విజయవాడ – గుంటూరుమధ్య గురువారంనాడు సరాసరి డబులింగ్ పద్ధతికి కేంద్ర మంత్రి శ్రీ బహుగుణ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

'కాశ్మీర్ సమస్యపై నా ప్రకటనలలో మార్పు లేదు'

విలీనీకరణకు, లేదా స్వతంత్రరాజ్య ప్రతిపత్తికి ప్రజలకు హక్కు వున్నదని శ్రీ అబ్దుల్లా వివరణ

శ్రీనగర్, జూలై 19— కాశ్మీర్ విలీనీకరణ, స్వపరిపాలనా ప్రతిపత్తి అనినాదాన సంబంధం కలదని ప్రకటించిన వారం రోజులైనప్పటికీ షేక్ అబ్దుల్లా విన్న కాశ్మీర్ ప్రజలకు ఇండియాలో వుండిపోవడానికి, లేదా పాకిస్తాన్‌తో విలీనం కావడానికి లేదా స్వతంత్ర దేశంగా వుండడానికి స్వేచ్ఛ వున్నదని, "ఈ ఎన్నిక వారి స్వంత వ్యవహారమ"ని చెప్పాడు.

ప్లెబిసైట్ ఫ్రంట్ కేంద్ర కార్యాలయం "ముహాద్ మంజిల్" అబ్దుల్లా ప్రకటనను పత్రికలకు విడుదల చేసింది.

ప్రజలు ఏ నిర్ణయం చేసినా తాను వారి మార్గానికి అడ్డురాబోనని, వారికి మంచి అని తోచినదానిని చేయవచ్చునని అబ్దుల్లా అన్నాడు.

రెండు రోజులవాడు పాకిస్తాన్‌లో మరణించిన కాశ్మీరి నాయకుడు ఘులామ్ నబీ జిల్కార్ సంస్మరణ సభలో మాట్లాడుతూ అయన ఈ విషయం చెప్పాడు.

1947 లో తన వైఖరికీ, ఇప్పటి వైఖరికీ మార్పు వున్నదని తప్పుగా అర్థం చేసుకున్నారని, కాని నేటికి కూడా తాను ఇండియాతో అనాటి కాశ్మీర్ విలీనీకరణ "శాశ్వతమైనది, చరితులతో కూడిన"దన్న తన అభిప్రాయానికే కట్టుబడి వున్నానని అయన అన్నాడు.

కాశ్మీర్ అంతిమ భవితవ్యం ప్రజల చేతులలో వున్నదని, వారి అమోదానికి బద్ధుడ్ని అది వుంటుందన్నదే అనాటి వరితు అని అయన వివరించాడు.

నలభై రెండేండ్ల ప్రజాసేవలో తానుగడిపానని, అయినా తాను "ఖండనాలలో" వున్నామన్న వాస్తవాన్ని కాశ్మీర్ ప్రజలు గుర్తించకపోవడం ఆశ్చర్యం కల్గిస్తున్నదని అయన అన్నాడు.

తానింక అవసాన దశలో వున్నానని, "నేను చనిపోయిన తరువాత నా భౌతిక కాయాన్ని అరేబియన్ సముద్రంలో కలపాలని కోరుతున్నా"నని, అంతేగాని "బాబి సమాధిలో వున్న దేశంలో" మాత్రం ఖననం చేయవలదని అన్నాడు.

ఫరూక్ ప్రకటన

పాకిస్తాన్ అనుకూల అవామీ కార్యాచరణ సంఘం నాయకుడు మౌలానా ఫరూక్ నేడొక సభలో మాట్లాడుతూ, జనవాక్య సేకరణపై ఆధారపడిన "స్వయంనిర్ణయాధికార హక్కు" వినాదాన్ని వదలుకోవడానికి తమ పార్టీ సిద్ధంగాలేదని అన్నారు.

కాశ్మీర్ స్వాతంత్రం ఇండియాలో విలీనమైపోయినదని భావించేవారు "తెలివిమాలిన ఊహాలోకం"లో నివసిస్తున్నారని అన్నారు.

నెలాఖరులోగా సిమెంటు సప్లయి

శ్రీ కుమారస్వామిరెడ్డికి ఫ్యాక్టరీ మేనేజర్ల హామీ

హైదరాబాద్, జూలై 19— సిమెంట్ కంట్రోలు ఉత్పత్తిని అమలుజరపడంలో గల వివిధ సమస్యల గురించి సెంట్రల్ సిమెంట్ కంట్రోలర్ శ్రీ సక్సేనా, రీజినల్ సిమెంట్ ఆఫీసర్ శ్రీ అరవిందు తన్ సిమెంట్ ఫ్యాక్టరీ మేనేజర్లతో రాష్ట్ర సిమెంట్ కంట్రోలర్ శ్రీ వి. కుమారస్వామిరెడ్డి నేడు సంప్రతింపులు జరిపారు.

వరంగల్లు, కాకినాడ మెడికల్ కాలేజీలలో సీట్ల సమస్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 20— వరంగల్లులోని కాకతీయ మెడికల్ కాలేజి, కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీలలో ప్రస్తుతం వున్న 150 సీట్లను తగ్గించవలదని ఆలిండియా మెడికల్ కౌన్సిల్‌కు విజ్ఞప్తి చేయవలసిని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ సంవత్సరం కాలేజీలలో అడ్మిషన్లను 150కి తగ్గించవలసిందని రెండుకాలేజీలను మెడికల్ కౌన్సిల్ ఆదేశించిన సంగతి గమనార్హం.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, తాలూకా ఆసుపత్రులను వచ్చే ప్రణాళికలో విస్తృతంచేయాలన్న ఆలోచన వున్నందువల్ల ప్రతి కాలేజీలోను 150 మందిని చేర్చుకోవలసిన అవసరత కలదని ప్రభుత్వం సూచిస్తున్నది.

పత్రికలపై గుత్తాధిపత్యం రద్దు బిల్లుకు శ్రీ లంక అసెంబ్లీ ఆమోదం

కొలంబో, జూలై 19— శ్రీలంకలో పెద్ద పెద్ద పత్రికల గ్రూపు అయిన విజయ పత్రికే కుటుంబ గుత్తాధిపత్యాన్ని రద్దుచేసే ప్రభుత్వం బిల్లును నేడు శ్రీలంక పార్లమెంటు ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 111, వ్యతిరేకంగా 21 ఓట్లు వచ్చాయి.

ఈ బిల్లుపై 15 గంటలసేపు చర్చ జరిగింది.

త్రివేండ్రం చెరువులో పసిపాప మృతదేహం

తిరువేంద్రం, జూలై 20— గత అదివారం 20 వేల రూపాయలకోసం కిడ్నాపయిన "రజనీ" మృతదేహాన్ని ఒక చెరువులో వుండగా నేరపరిశోధక శాఖ పోలీసులు వెలికితీశారు.

ఆ పసిపాప మెడకు రాయి కట్టి ఆ చెరువులో పడవేశారు. ఆ పాపకు పెట్టిన ఆభరణాలు కూడా దొరికాయి.

ఈ దారుణానికి ఒక విద్యార్థి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. అంతిని పోలీసులు విచారిస్తున్నారు.

గుడివాడలో కాలేజీ టీచర్ల నిరాహారదీక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, జూలై 19— తమ కోరికలను ప్రభుత్వం గుర్తించి, తీర్చాలికోరుతూ ఇక్కడి ఆర్కినేని నాగేశ్వరరావు కళాశాల అధ్యాపకులు, కె. టి. రెడ్డి మహిళా కళాశాల అధ్యాపక వర్గం సామూహిక నిరాహారదీక్ష సాగించాలని నిర్ణయించారు.

ఈ రోజు ఉదయంనుంచి గుడివాడలో ఆర్. డి. ఓ. శ్రీ అప్పన్నగారి ఆఫీసుపై ఎ. ఎస్. ఆర్. కళాశాల అధ్యాపకవర్గం దీక్ష ప్రారంభించారు.

ఉదయం శ్రీ అప్పన్న నిరాహారదీక్షా శిబిరం వద్దకు వచ్చి, అధ్యాపకుల సమస్యలు చర్చించారు. తదుపరి ఉదయ కళాశాల ప్రిన్సిపాల్‌గారు అయన కలవనుకుని పరీక్షలు నిర్వహించే విషయంపై చర్చించినట్టు పరీక్షలు పట్టరాల అవకాశాలు లేవని ప్రిన్సిపాల్ చెప్పినట్టు తెలుస్తున్నది.

సంక్షిప్త వార్తలు

తిరుపనంతపురం, జూలై 19— కేరళలోని 166 గ్రామాలను రేషన్యూ బోర్డు పరపూర్ణత ప్రాంతాలుగా నేడు ప్రకటించింది.

ఇవి రాష్ట్రంలోని 11 జిల్లాలలో ఎనిమిది జిల్లాలకు సంబంధించిన గ్రామాలు.

మేయర్ ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి

పూనా, జూలై 19— పూనా నగరం మేయర్‌గా "నగర సంఘటన" జరపబడిన ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ విఠల్ పర్వతరావు దివాకర్ నేడు ఎన్నికైనాడు.

ఈయన తన సమీప ప్రత్యర్థి (కాంగ్రెస్) శ్రీ హంద్రారావు మోడీని పదవీ విరమణ చేస్తున్న మేయర్ కాన్టింగ్ ఓటుతో ఓడించాడు.

పెరరిసు విఫల యత్నం

ఏథెన్సు, జూలై 19— సాయుధుడైన ఒక పాలస్తీనా పెరరిసు నేడు ఏథెన్స్‌లోని ఇజ్రాయెలీ ఎయిర్‌లైన్స్ ఆఫీసులకి బలవంతంగా చొరబడి, పదిమంది పన్నుహోటెల్ వద్ద 15 మందిని నిర్బంధించి వారిని వదిలిన అనంతరం సురక్షితంగా వందిందానికి విఫలయత్నం చేశాడు.

27 గ్రామాలకు ముంపు

అహ్మదాబాదు జూలై 19— కడదిన నాలుగు రోజులలో నర్మదా నదికి రెండవసారి ఉప్పెంగిన వరదలు వచ్చి పొంగిపోతున్నందున, నదీ ప్రాంతమున ట్రోడ్ జిల్లాలోని 27 గ్రామాలకు ముంపు ప్రమాదం వున్నందున అధికారులు హెచ్చరికలు చేశారు.

ఉజ్జయిని వీధులలో వరద

ఉజ్జయిని, జూలై 19— క్షిప్రా, దామర్, కాలీసింధ్ నదులు పొంగినందున వరదనీరు రోడ్డు రవాణాకు అంతరాయం కల్గించడంతో ఉజ్జయిని నగరానికి నేడు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. పల్లపు ప్రాంతాలన్నీ జలమయమైనాయి.

కాల్పులపై న్యాయవిచారణ

పాట్నా, జూలై 19— బోజ్‌పూర్ జిల్లాలోని చేరి గ్రామంలో పేద అరవ తెగవారు జరిగిన పోలీసు కాల్పుల గురించి (మృతుల సంఖ్య నాలుగు, 25 మంది క్షతగాత్రులు) న్యాయవిచారణ జరపాలని బీహార్ ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

మెడికల్ ఆఫీసర్ మృతి

కడప, జూలై 19— కడప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి తెలుగు శ్రీ పి.ఆర్. రామచంద్రుడు విన్న గుండెజబ్బుతో మరణించాడు. ఈయన వయస్సు 54 సంవత్సరాలు.

మైనారిటీల మహాసభ

కొత్తగూడెం, జూలై 19— ఖమ్మం జిల్లా సర్వం వర్గాల మైనారిటీ మహాసభ ఈ నెల 22 న ఇక్కడ జరుగనున్నది. మహాసభను మాజీ మంత్రి శ్రీ రాజారాం ప్రారంభిస్తారు.

సహకార శాఖలో ఆంధ్ర ఉద్యోగులకు అన్యాయాలు

గవర్నర్‌కు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో శ్రీనివాసులురెడ్డి వివరణ

హైదరాబాద్, జూలై 20— కాపన పట్టుదు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మొన్న గవర్నర్ ఇండూరాదు దేశాయ్‌కు 15 పేజీల విజ్ఞాపన పత్రాలను సమర్పించారు.

అందులో ఒకదానిలో సహకార శాఖలో ఆంధ్ర ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలను గురించి, 13 పేజీలలో వివరించారు.

జిల్లా సరిపర్ అధ్యక్షులకీ, సమితి అధ్యక్షులనుంచి తీసివేయడాన్ని అధికారాలు తిరిగి సంక్రమింపచేయాలని సహకార శాఖ విజ్ఞాపనపత్రంలో కోరారు.

వాకాడు హరిజన హాస్టల్‌లో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించి తర్వగ తేల్చాలని కోరుతూ మూడు పేజీల విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ప్రభుత్వ పాఠ్యగ్రంథాల ముద్రణాలయాన్ని ఒక ప్రాంతానికి రాజమండ్రిలోను, మరొకదానికి కర్నూలులోను నెలకొల్పాలని మరొక విజ్ఞాపన పత్రంలో సూచించారు.

పాప్యులర్ పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతి గెలుపొందగలరు
సహాయము కొరకు 62 మొత్తము గల నమూనా

12	15	18	17
19	16	13	14
21	22	11	8
10	9	20	23

మొదటి బహుమతి : ఒక స్కూటరు వెస్పా లేక అల్పిన్ రిఫ్రిజిరేటరు లేక టెలివిజన్ సెట్టు. రెండవ బహుమతి: ఒక టేపు రికార్డరు లేక ఆటో మాటిక్ కెమెరా. మూడవబహుమతి: (100) బోనిదా జపాన్ మోడల్ 3 బాండ్ ఆల్‌వర్లీ ట్రాన్సిస్టర్లు ధర 275/-లో సగం ధర. ప్రతి కుటుంబమునకు కావలసిన జీవిత కాలపు బహుమతి. 9(తొమ్మిది)నుంచి 21 (ఇరువది ఒకటి) వరకుగల అంకెలను పైభాగీయులలో నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటుకూడినా మొత్తం 65 (అరువది ఆరు) వచ్చినట్లు ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించి పూరింపవలయును. ఎంట్రీలను వాదా కాగితము ఉపయోగించాలి.

ఆఖరి పోస్టింగ్ తేదీ: 17-8-73 ఫలితం తేదీ: 20-8-73

పోటీకి నిబంధనలు : (1) ప్రమోటర్ల తీర్మానము బాధ్యమైనది తప్పనిసరిగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఇది ఒక ముఖ్యమైనవిషయము. (2) ఎంట్రీ యొక్క సక్రమమును అఫిషియల్ పీలు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. (3) నగదుగా బహుమతి ఇవ్వబడదు. 4 మొదటిబహుమతి : (1) అఫిషియల్ సొల్యూషన్‌తో సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (5) రెండవ బహుమతి : (1) పై మూడు అడ్డగీటులు సమానంగా వున్నదానికి ఇవ్వబడును. (6) మూడవ బహుమతి (100) మా అఫిషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసతోనైనా, సంఖ్యతోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (7) గెలుపొందినవారు వదడు బహుమతులు పొందుటకు పోస్టేజీ, ప్యాకింగ్, లైసెన్స్ ఫీజు చెల్లింపవలయును. (8) ఫలితముల కొరకు 40 పైసల స్టాంపులు పంపాలి. (9) కటింగ్ లేక నిబంధనల కాపీని భవిష్యత్తులో ఉపయోగార్థం ఇందుకోండి.

Contest Organizer SWASTIKA INDIA(D-66)P.B.No.1564, Delhi-6

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
టెండరు-కం-వేలం నోటీసు

అగస్టు 1973, 10 & 11 తేదీలలో
విద్యాధరపురం, విజయవాడలో

విజయవాడలో దిగువ తెలియపర్చబడిన మెటీరియల్స్ "As is Where is Condition" పై డిస్పోజల్ చేయుటకు పబ్లిక్ టెండర్లు కోరబడుచున్నవి.

వ నెం.	మెటీరియల్ వివరము	మొత్తము	మరుదు ఉన్న/పిన్ ఒకటికి రేటు
1.	రెడియేటర్ మరియు పార్టులు	1,700	Kgs
2.	సిలిండర్ హెడ్ ఎంప్లేట్	5,800	..
3.	గేర్ బాక్స్ లాడ్ పార్టులు	3,000	..
4.	బేరింగ్ స్క్రాప్	3,000	..
5.	పిలియన్‌లో క్రేన్ పిన్ మరియు డిఫరెన్షియల్ హౌసింగ్ స్క్రాప్	1,000	..
6.	ఆర్. యం. వి. పార్ట్స్ స్క్రాప్	25,000	..
7.	అల్యూమినియం స్క్రాప్	10,000	..
8.	స్ప్రింగ్ బ్లేడ్స్ స్క్రాప్	75 000	..
9.	యం. యస్. స్క్రాప్	25,000	..
10.	అల్యూమినియం బరింట్ బాడీస్	6	Nos
11.	హెర్క్యులీ టయంటి & బెడ్‌ఫోర్డ్	27	Nos
12.	కవర్స్ స్క్రాప్ 900×20 సైలాన్	100	..
13	ట్యూబులు 900×20	2 500	..
14.	ఫ్లాప్స్	2,500	..
15.	20కి.లీటర్ల కెపాసిటీ బారల్స్‌తో ఉపయోగించిన ఆయిల్ ఇంజన్	350	..
16.	రబ్బర్ బఫింగ్ పౌడరు	30	ఉన్నులు

తెలియపరచిన మొత్తం సమారుగా ఇవ్వబడినది. ఇచ్చినదైన మొత్తము వేలము సమయములో తెలియపర్చబడును. అందుచేత పేర తెల్పిన ప్రతి అయిటమునకు ఎదురుగా తెలియపర్చినట్లు ఉన్న / పిస్ ఒకటికి మా టెండరు పెడ్యూలుపై అక్షర దాఖలుచేయవలయును. అయిటం నెంబర్లకు ప్రత్యేక టెండర్లు యివ్వవలయును.

(ఎ) 1 నుంచి 6 (బి) 7 నుంచి 10 (సి) 11
(డి) 12 నుంచి 14 (ఇ) 15 (యఫ్) 16

టెండరు ఒకటి రు. 5/- లు చెల్లించి, స్టోర్స్ ఆఫీసర్, (జనరల్) ఎ.పి. యస్.ఆర్.టి.సి. విద్యాధరపురం, విజయవాడ-1 (ఆం.ప్ర) వారి నుండి టెండరు పెడ్యూళ్ళు పొందవచ్చును.

టెండరు పెడ్యూళ్ళు 16-7-1973 నుంచి 9-8-1973 వరకు లభించును. అయిటములకు వేలం తేదీలో వేలం పూర్తియైన పిమ్మట టెండరు పెడ్యూళ్ళు తెరువబడును.

సం/— .....
జనరల్ మేనేజరు

భారత దేశంలో తయారయ్యే
ప్రతి వాహనంలోను టాల్‌బ్రోజ్ గాస్కెట్ ఉన్నది



టాల్‌బ్రోస్

భారతదేశంలో అత్యధికంగా విక్రయింపబడుతున్న గాస్కెట్లు

బండితో వచ్చే పరికరముగానేమి, విడిగా పార్టుగానేమి, టాల్‌బ్రోస్ గాస్కెట్‌లు దేశీయమైన మోటారు పరిశ్రమ అభివృద్ధికి దోహదమిస్తున్నవి.

ఆటోమోటివ్, ట్రాక్టర్, [illegible] పారిశ్రామిక [illegible] యోగం నిమిత్తం, మేము టాల్‌బ్రోస్ 6000 రకాలకు పైగా గాస్కెట్లను తయారుచేస్తున్నాము.

Talbros GASKETS

మేసెస్-టాల్‌బ్రోస్ ప్రైవేట్ లిమిటెడ్, 14,1 [illegible]

AIFARS-PT 20/73 TL

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 72

Applications are invited for undermentioned posts. Age as on 1-1-1973 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. *Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from erstwhile East Pakistan, repatriates from Burma and Sri Lanka and for persons who migrated from East African countries of Kenya, Uganda and United Republic of Tanzania.* Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher Initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, Shahjahan Road, New Delhi-110011. Requests for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23×10 cms, indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from erstwhile East Pakistan who migrated on or after 1-1-1964 but before 25-3-1971 and to repatriates from Burma and Sri Lanka who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 20th August, 1973 (3rd September, 1973 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 12, 13 and 14 permanent. Post at S. No. 11 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 4 and 8 temporary but likely to become permanent. Posts at S. Nos. 3, 6, 7 and 10 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 1, 2, 5 and 9 temporary.

One post each at S. No. 8 reserved for Scheduled Castes and Scheduled Tribes candidates. Posts at S. Nos. 5 and 13 and one post each at S. Nos. 2 and 14 reserved for Scheduled Castes candidates who alone need apply.

One post at S. No. 2 and two posts at S. No. 8 reserved for Emergency Commissioned/Short Service Commissioned Officers who were commissioned in the Armed Forces on or after 1-11-1962 but before 10-1-1968 or who had joined any pre-Commission training before the latter date, but who were commissioned after that date and are released/invalided owing to disability attributable to military service/due to be released if available; otherwise to be treated as unreserved. Post at S. No. 6 reserved for Emergency Commissioned/Short Service Commissioned Officers belonging to Scheduled Castes category who were commissioned in the Armed Forces on or after 1-11-1962 but before 10-1-1968 or who had joined any pre-Commission training before the latter date, but who were commissioned after that date and are released/invalided owing to disability attributable to military service/due to be released, if such a suitable candidate is available, otherwise to be treated as reserved for general candidates belonging to the category of Emergency Commissioned/Short Service Commissioned Officers, failing which, to be treated as unreserved.

1. One Adviser in National Accounting, Indian Co-operation Mission, Nepal, Ministry of External Affairs. Pay Rs. 1300—60—1600 (plus special allowances as admissible in Nepal). Age preferably below 50 years. Qualifications essential (i) Second class Master's degree in Statistics or Mathematics/Economics/Commerce (with Statistics) of a recognised university or equivalent. (ii) Ten years' experience of statistical work/investigation/research, including at least five years' experience of preparation of estimates for National Income Accounts and supporting tables in respect of underdeveloped countries. (iii) Knowledge of modern statistical theories and/or training in National Accounts, including familiarity with techniques and methodology adopted by less developed countries for estimation and filling up statistical gaps in National Accounts.

2. Five Economic Investigators, Grade I, Planning Commission. Pay Rs. 325—15—475—EB—20—575. Age limit 30 years. Qualifications essential: *For three posts in the Economic Discipline:* (i) Master's degree in Economics or Commerce of a recognised university or equivalent qualification. (ii) About two years' experience of economic research/investigation in a Government office or research institute preferably relating to employment schemes. *For two posts in the Statistics Discipline:* (i) Master's degree in Statistics, Mathematics/Economics (with Statistics) of a recognised university or equivalent qualification. *Or* Degree of a recognised university with Mathematics / Economics / Statistics as a subject, and a diploma in Statistics, after at least two years' post-graduate training in a recognised institution. (ii) About two years' experience of statistical work involving collection, compilation and interpretation of statistical data in a government office or research institute preferably relating to employment schemes.

3. One Senior Scientific Officer Grade I, Aeronautical Development Establishment, Bangalore, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 700—50—1250. Age preferably below 40 years. Qualifications essential (i) Second class degree in Instrument Technology/Electrical Engineering of a recognised university or equivalent. (ii) About four years' experience in type testing, including environmental testing of aircraft components/equipment; and also in setting up of environmental and standards laboratories to meet the requirements of R&D activities in the field of auronautics.

4. One Lecturer in Aeronautical Engineering, Punjab Engineering College, Chandigarh Administration, Chandigarh. Pay Rs. 400—30—700/40—1100. Age limit 30 years. Qualifications essential: Second class degree in Aeronautical Engineering of a recognised university or equivalent.

5. One Translation Officer (Russian/English), Air Force, Ministry of Defence (Air Headquarters). Pay Rs. 400—40—800—50—950. Age limit 45 years. Qualifications essential (i) Degree in Electrical/Mechanical/Tele-Communication/Aeronautical Engineering of a recognised university or equivalent. (ii) Diploma or High Proficiency Certificate in Russian language of a recognised institution or equivalent. (iii) About two years' experience of teaching Russian or Translation/Interpretation/Editing work from Russian into English and vice versa.

6. One System Analyst/Programmer/Console Controller, Naval Headquarters, Ministry of Defence. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age limit 35 years. Qualifications essential (i) Degree in Mechanical/Marine/Electrical/Electronics/Industrial Engineering/Naval Architecture of a recognised university or equivalent. (ii) About three years' experience in programming/system analysis in an electronic data processing unit. *OR* (i) Master's degree in Physics/Mathematics/Statistics / Operational Research of a recognised university or equivalent. (ii) About three years' experience in programming/system analysis in an electronic data processing unit.

7. Two Senior Scientific Officers Grade II, Aeronautical Development Establishment, Bangalore, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) *For categories I and II:* Second class degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) *For category I (one post):* About two years' experience in production, manufacturing methods and testing in aircraft industry. *For category II (one post):* About two years' experience in production, manufacturing methods and production planning in a modern workshop.

8. Seven Assistant Naval Store Officers, Indian Navy, Ministry of Defence. Pay Rs. 350—25—500—30—590—EB—30—800. Age limit 40 years. Not relaxable for Government servants. Qualifications essential (A) A degree in Mechanical/Electrical/Marine Engineering/Business Administration of a recognised university or equivalent. *OR* (B) (i) A degree in Arts or Science or Commerce of a recognised university. (ii) About five years' experience in store provision and accounting in a Government department or a private firm of repute. *OR* (C) (i) Matriculate of a recognised university or equivalent. (ii) About ten years' experience in naval workshops or repair organisations or of duties connected with handling of stores and equipment in naval depots including about one year's service afloat.

9. One Manager (Distribution), Delhi Milk Scheme, Ministry of Agriculture (Department of Agriculture). Pay Rs. 1100—50—1400. Age limit 45 years. Qualifications essential (i) Degree of a recognised university or equivalent qualification. (ii) About seven years' experience in a responsible position of marketing and sales promotion work, preferably relating to perishable agricultural commodities.

10. One Deputy Director (Planning & Development), Directorate of Jute Development, Calcutta, Ministry of Agriculture (Department of Agriculture). Pay Rs. 700—40—1100—50/2—1250. Age limit 40 years. Qualifications essential (i) Master's degree in Agriculture/Agricultural Economics of a recognised university or equivalent. (ii) About five years' experience in planning and development of Agricultural programme.

11. One Assistant Chemist, National Museum, New Delhi, Department of Culture. Pay Rs. 400—40—800—50—950. Age limit 45 years. Qualifications essential (i) Master's degree of a recognised university or equivalent in Physical or Inorganic Chemistry. (ii) Adequate experience in the analysis of alloys, silicates and mortars. (iii) Research experience with evidence of published research work.

12. One Health Educator (Teachers' Training), Directorate General of Health Services, Ministry of Health & Family Planning (Department of Health). Pay Rs. 400—40—800—50—EB—30—850—EB—30—880—35—900. Age limit 35 years. Qualifications essential (i) Second class Master's degree in Arts or Science of a recognised university or equivalent. (ii) Degree in Education or Teachers' Training. (iii) About three years' experience of teaching in a recognised school/teachers' training institute. (iv) Experience in primary education.

13. One Lecturer in Japanese, School of Foreign Languages, Ministry of Defence. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age limit 30 years. Qualifications essential (i) Degree of a recognised university or equivalent. (ii) Degree or Diploma of a recognised university institution or equivalent in Japanese. (iii) Proficiency in English.

14. Two Senior School Inspectors, Municipal Corporation of Delhi, Delhi. Pay Rs. 425—25—500—30—680. Age limit 35 years. Relaxable for Government servants and employees of the Municipal Corporation of Delhi. Qualifications essential (i) Master's or equivalent degree of a recognised university. (ii) Degree in Teachers' Training/Education. (iii) Five years' experience as school inspector/post-graduate teacher/trained graduate teacher.

SECTION OFFICERS' GRADE (RAILWAY BOARD) LIMITED DEPARTMENTAL COMPETITIVE EXAMINATION, 1974

The Union Public Service Commission will hold a limited departmental competitive examination commencing on 8th January, 1974 for inclusion in the Select List for Section Officers' Grade of the Railway Board Secretariat Service. The examination is open only to certain categories of departmental candidates who are employed in the Assistants' Grade of the Railway Board Secretariat Service. Full particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, New Delhi-110011, by remitting Re. 1 by money order or on cash payment at counter in Commission's office. Candidates must clearly state on money order coupons "Section Officers' Grade (Railway Board) Limited Departmental Competitive Examination, 1974" and also give their names and full postal addresses in block letters. Postal orders or cheques or currency notes not acceptable in lieu of money orders. Completed applications must reach the Union Public Service Commission by 3rd September, 1973.

davp 560 (16)/73

విపణివీధి

విజయవాడ

బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 20—

వెండి 1 కి. గ్రా.	615.00
వెండి 10 గ్రా.	6.20

కొబ్బరి కాయలు (1000)

విజయవాడ	800.00
పాలకొల్లు	750.00
అమలాపురం	720.00

ధాన్యం

అక్కుపట్ట నెంబర్లు	100 కి. గ్రా.	84.30	కందులు 175.00
		—	మినుములు 182.00
			పెసలు 210.00
బియ్యం			శనగలు 210.00
అక్కుపట్ట నెంబర్లు	100 కి. గ్రా.	185.00	వేరుశనగనూనె 830.00
		165.00	దనియాలు 250.00

ఈచిత్రంలో కృష్ణ, కృష్ణంరాజు సత్యనారాయణ గార్ల స్నేహబంధం ఎటువంటిదో దర్శకుడు పిచ్చంద్ర శేఖరరెడ్డి, కథకుడు నిర్మాత యస్.వి. సుబ్బరాజు గార్ల స్నేహబంధం నాతో అటువంటిది. ఆ బంధంతోనే ఈ చిత్రాలకి సంభాషణలు వ్రాశాను. మా చిత్రాలను ఆదరించే మీరు ఈ చిత్రాన్ని ఆదరిస్తారని ఎదురుచూస్తూ—

మీ అభిమాని కొడాలి గుణసరినాబుణరావు

శ్రీనాథ కంబైన్స్

స్నేహబంధం

నటి నటులు: కృష్ణ, కృష్ణంరాజు, పిచ్చంద్ర శేఖరరెడ్డి, దాసరి నారాయణరావు

121 వ రోజు

తప్పక చూడండి!

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్

తాత-మనవడు

నిర్మాత: కె. రాఘవ * దాసరి నారాయణరావు

తారకరామ థియేటర్

డా॥ రాయ్

గుప్తరోగముల నివారణనిపుణులు

ఆనందము లేనిదే జీవితము లేదు

ప్రపంచములో ఎంతోమంది స్త్రీలు - పురుషులు రోగము, కొంపర్యము ఉండికూడ బలహీనత ఉండడముపల్ల జీవితముయొక్క ముఖ్యమైన సుఖము పొందలేకపోతున్నారు. మా యొక్క 23 సంవత్సరాల అనుభవంతో నిర్మించిన మందులను వాడి జీవితంయొక్క సంపూర్ణసుఖమును పొందండి. పరుషుల బలహీనత విద్యుచ్ఛక్తి యంత్రము లచే బాగుచేయబడును.

సంప్రదించువేళలు: ఉ॥ 8-00 నుండి 1-00; సా॥ 4-00 నుండి 9-30

రాయ్ మెడికల్ హాల్

అలంకార్ టాకీస్ ఎదుట—విజయవాడ—3

ఫోన్ 74658 [ఆదివారంరోజు కూడ తెరచి వుంటుంది]

అంజలీ పిక్చర్స్ కంబైన్

భక్తతుకారాం (ఈస్ట్‌మన్ కలర్)

చిత్ర నిర్మాత శ్రీ ఆదివారాయణరావు శ్రీమతి అంజలీదేవి గారలకు విజయవాడలో నివీడివత రజతోత్సవ వందర్యమున జరిగిన ఆదివారంనవలో అభ్యర్థులు పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు, దర్శకులు వి. మధుసూదనరావు మరియు పాత్రధారులు పెరిబుచ్చిన అభిప్రాయాలతో కూర్చిన ఆల్ ఇండియా రేడియో ప్రత్యేక కార్యక్రమము 31 వ తేది రాత్రి గం. 9-30 లకు ఏపీ ధారతిలో వినండి.

నేడే చూడండి!



జీవనతరంగాలు

దేవదాసు రామారావు

తారిపెద్ద రామారావు

నవయుగ

NVKR



2 వ వారం

స్త్రీలను పరవశింపజేస్తున్న భక్తిరస చిత్రం!

అశోక్ బ్రదర్స్ సమర్పించు అభిరామి మూవీస్

దేవీ లలితాంబ

కె.ఆర్.విజయ...రాజబాబు

చంద్రమోహన్...జయ

ముక్కామల...అల్లురామలింగయ్య

నవయుగ

G.N.వేలుమణి

Veekay

6 వ వారం

దేవుడా దేవుడా దేవుడా దేవుడా దేవుడా దేవుడా

శ్రీనివాస్ సమర్పించు శ్రీ కిలింపంపర్వాల

శ్రీ కిలింపంపర్వాల

Veekay

జూలై 27 విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

ఎమ్.బాలయ్య B.E సమర్పించు

అమృతా ఫిలింస్

నేరము శిక్ష

దర్శకత్వం కె.విశ్వనాథ్ B.Sc.,

కథ: బాలయ్య B.E సంగీతం: ఎస్.రాజేశ్వరరావు

నిర్మాతలు: అలపర్తి సూర్యనారాయణ

మన్నవ వెంకట్రావ్

శ్రీఫిలింస్

రచన: సముద్రాల (జూ), మోదుకూరి జాన్సన్ కెమెరా: బి.రామచంద్రయ్య, జి.వి.ఆర్.యోగానంద్; మైసూర్: మూవీలాండ్ మూవీస్; తూర్పుగోదావరి జిల్లా: శ్రీ వెంకటరమణ పిక్చర్స్ కాకినాడ [శ్రీఫిలింస్ వారు]

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor: Narla Venkateswara Rao